ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ.09.01.2026 సమయం. 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. మేడ్ ఇన్ ఇండియా, మేడ్ ఫర్ ది వరల్డ్ స్ఫూర్తిని ప్రతిబింబిస్తూ భారత్ ఒక ప్రత్యేకమైన AI నమూనాను ప్రపంచానికి అందించాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు.
2. వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ రెండవ ఎడిషన్ ఈరోజు న్యూఢిల్లీలో ప్రారంభమవుతుంది.
3. ఉగ్రవాద మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకుని - ఉగ్రవాద నిరోధ కార్యకలాపాలు మిషన్ మోడ్‌లో కొనసాగించాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు.
4. కౌలాలంపూర్‌లో ఈ రోజు జరిగే మలేషియా ఓపెన్ క్వార్టర్ ఫైనల్‌లో భారత షట్లర్ పివి సింధు - జపాన్ క్రీడాకారిణి అకానే యమగుచితో తలపడుతుంది.

---------------------------

**NEW-PM INDIAN AI START**

మేడ్ ఇన్ ఇండియా, మేడ్ ఫర్ ది వరల్డ్ స్ఫూర్తిని ప్రతిబింబిస్తూ భారత్ ఒక ప్రత్యేకమైన AI నమూనాను ప్రపంచానికి అందించాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. నైతిక, నిష్పాక్షికమైన, పారదర్శకమైన డేటా గోప్యతా సూత్రాలపై ఆధారపడిన భారతీయ AI నమూనాలను అభివృద్ధి చేయాలని చెప్పారు.

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నిన్న న్యూఢిల్లీలో భారత AI స్టార్టప్‌లతో జరిగిన రౌండ్‌టేబుల్ సమావేశానికి అధ్యక్షత వహించారు. వచ్చే నెలలో జరగనున్న ఇండియా AI ఇంపాక్ట్ సమ్మిట్ 2026కి ముందు AI for ALL: గ్లోబల్ ఇంపాక్ట్ ఛాలెంజ్‌కు అర్హత సాధించిన 12 భారతీయ AI

స్టార్టప్‌లు ఈ సమావేశానికి హాజరయ్యాయి. ఈ స్టార్టప్‌లు భారతీయ భాషా ఫౌండేషన్ మోడల్‌లు, ఇ-కామర్స్ కోసం జనరేటివ్ AIని ఉపయోగించి 3D కంటెంట్, మార్కెటింగ్, ఇంజనీరింగ్ సిమ్యులేషన్‌లు, హెల్త్ కేర్ డయాగ్నస్టిక్స్, వైద్య పరిశోధన వంటి విభిన్న రంగాలలో పనిచేస్తున్నాయి. సమాజంలో పరివర్తన తీసుకురావడంలో కృత్రిమ మేధస్సు ప్రాముఖ్యతను ప్రధాన మంత్రి వివరించారు. దేశ భవిష్యత్తుకు స్టార్టప్‌లు, AI వ్యవస్థాపకులు - సహ నిర్మాతలని, ప్రపంచవ్యాప్తంగా AI పొదుపు ఆవిష్కరణలను దేశం ప్రోత్సహిస్తుందని ప్రధానమంత్రి అన్నారు. భారతీయ AI నమూనాలు విభిన్నంగా ఉండాలని, స్థానిక, స్వదేశీ కంటెంట్, ప్రాంతీయ భాషలను ప్రోత్సహించాలని కూడా మోదీ సూచించారు.

**NSD**

-------------------------------

**Jitendra Singh**

భవిష్యత్తులో ప్రభావవంతమైన ప్రజా పాలనను - అమలు చేయడానికి కృత్రిమ మేధస్సును - మానవ మేధస్సుతో కలిపే హైబ్రిడ్ నమూనా చాలా కీలకమని - సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు, పెన్షన్ల శాఖ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు. న్యూఢిల్లీలో AI పై జరిగిన వర్క్ షాప్‌లో ప్రసంగిస్తూ మంత్రి... కృత్రిమ మేధస్సును ఒక శక్తివంతమైన సాధనంగా చూడాలని చెప్పారు.

**S/B - Jitendra Singh**

**NSD**

-------------------------------

**YOUNG LEADERS DIALOGUE**

వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ 2026 రెండవ ఎడిషన్ ఈరోజు న్యూఢిల్లీలో ప్రారంభమవుతుంది. యువజన వ్యవహారాలు, క్రీడల శాఖ మంత్రి మన్సుఖ్ మాండవియా నిన్న న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ..... జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ సమక్షంలో సదస్సు ఈరోజు ప్రారంభమవుతుందని తెలిపారు. ఈ నెల 12వ తేదీన జరిగే ముగింపు వేడుకకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హాజరవుతారని ఆయన చెప్పారు. ఈ నాలుగు రోజుల కార్యక్రమంలో దేశ విదేశాల నుండి 2 వేల 500 మందికి పైగా యువత

పాల్గొంటారని మాండవియా తెలిపారు. ఇస్రో వ్యోమగామి గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లా, గ్రూప్ కెప్టెన్ ప్రశాంత్ నాయర్ పాల్గొనేవారితో ముచ్చటిస్తారని, భారత మహిళల క్రికెట్ జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ - పాల్గొంటారని మంత్రి తెలిపారు.

**NSD**

-------------------------------

**REV. SHAH-J&K**

ఉగ్రవాద మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకుని - ఉగ్రవాద వ్యతిరేక కార్యకలాపాలు మిషన్ మోడ్‌లో కొనసాగాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. జమ్మూ కాశ్మీర్‌పై జరిగిన ఉన్నత స్థాయి భద్రతా సమీక్షా సమావేశంలో మాట్లాడుతూ అమిత్ షా... వీలైనంత త్వరగా ఉగ్రవాద రహిత జమ్మూ కాశ్మీర్ లక్ష్యాన్ని సాధించడానికి అన్ని వనరులు అందుబాటులో ఉంచుతామని చెప్పారు. ఆర్టికల్ 370 రద్దు తర్వాత సాధించిన విజయాలు కొనసాగేలా చూసేందుకు అన్ని భద్రతా సంస్థలు సమన్వయంతో పనిచేయాలని అమిత్ షా సూచించారు. జమ్మూ కాశ్మీర్‌లో శాశ్వత శాంతిని నెలకొల్పడానికి, ఉగ్రవాదాన్ని పూర్తిగా నిర్మూలించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు.

**NSD**

-------------------------------

**GADKARI-CASHLESS SCHEME**

రోడ్డు ప్రమాద బాధితుల కోసం త్వరలో నగదు రహిత వైద్య చికిత్స పథకాన్ని ప్రారంభించనున్నట్లు రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ప్రకటించారు. న్యూఢిల్లీలో అన్ని రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాల రవాణా మంత్రులు, రవాణా అభివృద్ధి మండలి 43వ సమావేశంలో మాట్లాడుతూ మంత్రి.... ఈ పథకం కింద, రోడ్డు ప్రమాద బాధితులకు కనీసం ఏడు రోజుల పాటు లక్షా 50 వేల రూపాయల వరకు నగదు రహిత చికిత్స పొందే హక్కు ఉంటుందని చెప్పారు. ఏ రోడ్డులో ప్రమాదం జరిగినా, బాధితుడిని ఆసుపత్రికి చేర్చడానికి సహాయం చేసే వారికి 25 వేల రూపాయల బహుమతి

అందజేయబడుతుందని గడ్కరీ తెలిపారు.  సహాయం చేసిన వారిని 'రహవీర్'లుగా పిలుస్తారని ఆయన అన్నారు. ఈ పథకం పైలట్ ప్రాజెక్ట్ ఇటీవల ఉత్తరప్రదేశ్, హర్యానా, పంజాబ్, చండీగఢ్‌తో సహా వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో ప్రారంభమైందని మంత్రి తెలిపారు.

**S/B – GADKARI**

**NSD**

-------------------------------

**BJP ECONOMY**

ప్రపంచ వ్యాప్తంగా సవాళ్లు, భౌగోళిక రాజకీయ అస్థిరత నెలకొన్నప్పటికీ దేశ ఆర్థిక వ్యవస్థ పటిష్టమైన వృద్ధిని నమోదు చేస్తోందని భారతీయ జనతా పార్టీ పేర్కొంది.  ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారే దిశగా భారత్ స్థిరంగా అడుగులు వేస్తోందని పేర్కొంది. న్యూఢిల్లీలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో పార్టీ ప్రతినిధి గోపాల్ కృష్ణ అగర్వాల్ స్థూల దేశీయోత్పత్తి ముందస్తు అంచనాలను గురించి తెలియచేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో తయారీ రంగం, వ్యవసాయం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థతో పాటు ఉపాధి కల్పించే నిర్మాణ రంగం, గృహ నిర్మాణ రంగాల్లో బలమైన వృద్ధి కనిపిస్తోందని తెలిపారు.

**S/B - AGARWAL**

తరువాతి తరం జీఎస్టీ సంస్కరణల్లో భాగంగా పన్ను రేట్లను గణనీయంగా తగ్గించినప్పటికీ, వస్తు సేవల పన్ను వసూళ్లు ప్రతి నెలా స్థిరమైన వృద్ధిని నమోదు చేస్తున్నాయని అగర్వాల్ పేర్కొన్నారు.

**NSD**

-------------------------------

**ECI CEOS CONFERENCE**

భారత ఎన్నికల సంఘం నిన్న న్యూఢిల్లీలో ప్రధాన ఎన్నికల అధికారుల  సమావేశాన్ని నిర్వహించింది. ఈ నెల 21 నుండి 23 వరకు న్యూఢిల్లీలోని భారత్ మండపంలో జరగనున్న 'ఇండియా ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ డెమోక్రసీ అండ్ ఎలక్షన్ మేనేజ్‌మెంట్'

సన్నాహకాల్లో భాగంగా ఈ సమావేశం జరిగింది. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ తో పాటు ఎన్నికల కమిషనర్లు డాక్టర్ సుఖ్‌బీర్ సింగ్ సంధు, డాక్టర్ వివేక్ జోషి.. IICDEM 2026 విశేషాలను, అధికారుల నిర్దిష్ట పాత్రను వివరించారు. ఈ సదస్సులో ప్రధాన ఎన్నికల కమిషనర్లు నేతృత్వం వహించబోయే 36 థీమాటిక్ గ్రూపుల గురించి చర్చించారు. ఈ సదస్సు ఎన్నికల నిర్వహణ, ప్రజాస్వామ్య రంగంలో భారత్ ఆతిథ్యమిస్తున్న అతిపెద్ద అంతర్జాతీయ సదస్సుగా  నిలవనుంది.

**NSD**

-------------------------------

**BADMINTON - MALAYSIA OPEN**

కౌలాలంపూర్‌లో ఈ రోజు జరిగే మలేషియా ఓపెన్ క్వార్టర్ ఫైనల్‌లో భారత షట్లర్ పివి సింధు - జపాన్ క్రీడాకారిణి అకానే యమగుచితో తలపడుతుంది. నిన్న జరిగిన ప్రారంభ మ్యాచ్ లో సింధు 16వ రౌండ్‌లో ఎనిమిదో సీడ్ టోమోకో మియాజాకిని 21-8, 21-13 తేడాతో ఓడించింది. పురుషుల డబుల్స్ లో భారత అగ్రశ్రేణి జంట సాత్విక్‌సాయిరాజ్ రాంకిరెడ్డి, చిరాగ్ శెట్టి ఈరోజు క్వార్టర్ ఫైనల్‌లో ఇండోనేషియా కి చెందిన ఎంఎస్ ఫిక్రి - ఎఫ్ అల్ఫియన్‌తో తలపడతారు.

**NSD**

-------------------------------

**BS EP-I 08-01-2026**

**NEW-PM INDIAN AI START**

Prime Minister Narendra Modi has said that India should present a unique AI model to the world, reflecting the spirit of Made in India, and Made for the World. He emphasized on developing Indian AI models that are ethical, unbiased, transparent, and based on data privacy principles.

Prime Minister Narendra Modi today chaired the roundtable with Indian AI Start-Ups in New Delhi. Ahead of the India AI Impact Summit 2026 to be held in the country next month, 12 Indian AI start-ups which have qualified for the AI for ALL: Global Impact Challenge attended the

roundtable. During the meeting, they presented their ideas and work. These Start-ups are working in a diverse set of areas including Indian language foundation models, 3D content using generative AI for e-commerce, marketing, and personalized content creation, engineering simulations, healthcare diagnostics and medical research, among others.

During the meeting, Prime Minister highlighted the importance of artificial intelligence in bringing about transformation in society. He said that India will host the India AI Impact Summit next month, through which the country will play a major role in the technology sector. Mr Modi emphasised that startups and AI entrepreneurs are the co-architects of India's future and the country has immense capacity for both innovation and large-scale implementation. Prime Minister Modi said country can promote affordable AI, inclusive AI, and frugal innovation globally. He also suggested that Indian AI models should be distinct and should promote local and indigenous content and regional languages.

The AI Start-Ups commended country's strong commitment to advancing the artificial intelligence ecosystem in the country. They highlighted the rapid growth and vast future potential of the AI sector. The leaders said that India now offers a robust and enabling environment for AI development, firmly placing the country on the global AI map. Electronics and Information Technology Minister Ashwini Vaishnaw and Minister of State for Electronics and Information Technology Jitin Prasada were also present during the meeting.

**DIPENDRA/2020**

**BS EP-I 08-01-2026**

**GADKARI-CASHLESS SCHEME**

Road, Transport, and Highways Minister Nitin Gadkari today announced that Prime Minister Narendra Modi will launch a cashless medical treatment scheme for victims of road accidents soon. Mr Gadkari said this while addressing a press conference after chairing the 43rd meeting of the Transport Ministers of all states and Union Territories and the Transport Development Council in New Delhi.

The Minister said that under the scheme, road accident victims will be entitled to cashless treatment of up to one lakh 50 thousand rupees for a minimum of seven days. Mr Gadkari said that in case of accidents on any road, the Good Samaritan helping the victim to reach the hospital will be

awarded 25 thousand rupees. He said that such good Samaritans will be termed as Rahveers under the scheme. The Minister said that the pilot project of the scheme has recently been successfully concluded in various states and union territories, including Uttar Pradesh, Haryana, Punjab and Chandigarh.

**AKSHIT/1940**

**SHUKLA MP-I 09.01.2026**

**REV. SHAH-J&K**

Union Home Minister Amit Shah has said that counter-terror operations targeting terrorist infrastructure and terror financing must continue in a mission mode. Chairing a high-level security review meeting on Jammu and Kashmir, Mr Shah asserted that all the resources will be made available to achieve the goal of terror-free J&K at the earliest. Mr Shah directed all security agencies to remain alert and continue to work in synergy to ensure that the gains achieved after abrogation of Article 370 are sustained. The meeting was attended by J&K Lieutenant Governor Manoj Sinha, Union Home Secretary Govind Mohan, IB Director Tapan Kumar Deka, and the chief secretary and DGP of the Union Terrotory. Heads of Central Armed Police Forces (CAPFs) and other senior officers were also present in the meeting. He said, under the leadership of Prime Minister Narendra Modi, the government is committed to lasting peace in J&K and completely eliminating terrorism. Reiterating the zero tolerance policy against terrorism, Mr Shah said that due to sustained and coordinated efforts of the Modi government, the terror eco-system in J&K has been crippled. **KSHIT/ADARSH/0604**

**SHUKLA MP-II 09.01.2026**

**BADMINTON - MALAYSIA OPEN**

In Badminton, two-time Olympic medalist ace shuttler PV Sindhu will take on third-seeded Japanese Akane Yamaguchi in the quarterfinal of the Malaysia Open in Kuala Lumpur today. Earlier yesterday, she outclassed eighth seed Tomoko Miyazaki of Japan by 21-8, 21-13 in the Round of 16.

In men's doubles, top Indian pair of Satwiksairaj Rankireddy and Chirag Shetty will take on Indonesian duo M S Fikri and F Alfian in the quarterfinals today. They defeated Malaysia’s world number 17 Junaidi Arif and Roy King Yap 21-18, 21-11 in pre-quarterfinals.

Lakshya Sen and Ayush Shetty bowed out of the tournament after losing their respective pre-quarterfinal matches in the Men's Singles category.

**CB/NET/0415**

**SHUKLA MP-I 09.01.2026**

**YOUNG LEADERS DIALOGUE**

The second edition of the Viksit Bharat Young Leaders Dialogue 2026 will begin today in New Delhi. Youth Affairs and Sports Minister Mansukh Mandaviya announced this while addressing media in New Delhi today. The Minister said, the formal opening ceremony will be held tomorrow, in the presence of National Security Advisor Ajit Doval. He said, Prime Minister Narendra Modi will grace the concluding ceremony on 12th of this month.

Mr. Mandaviya said that more than 2 thousand 500 youth from across the country and abroad will participate in the 4-day event. He said that ISRO astronauts Group Captain Subhanshu Shukla and Group Captain Prasanth Nair will interact with the participants, while Indian Women's Cricket Team captain Harmanpreet Kaur will take part in a fireside interaction. He added that the dialogue will also witness the participation of eminent domain experts including Pullela Gopichand, Leander Paes, Palki Sharma, Kaivalya Vohra, Sibabrata Das, and Anand Kumar, along with Padma Awardees and young MPs and MLAs.

**CB/VISHNU/0436**

**Jitendra Singh**

Minister of State for Personnel, Public Grievances and Pensions Dr. Jitendra Singh said that a hybrid model combining artificial intelligence with human intelligence will be critical to building a future-ready, responsive and effective public administration. Addressing a workshop on AI for Capacity Building: Transforming Governance in New Delhi, the Minister underlined that artificial intelligence should be seen as a powerful means, not an end in itself, and must always be guided by human judgement and responsibility.

**[S/B-JITENDRA SINGH-SI-24 SECS]**